303132

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	వింటుద్వారా రు. పై.
1 సంవత్సరము	51 00	44 00
6 నెలలు	25 50	22 00
3 నెలలు	12 75	11 00
1 నెం	4 25	3 75

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNLER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 59

విజయవాడ, బుధవారం 29—5—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ఐ. ఆర్-5 అద్భుతమైన వరి

ఐ.ఆర్-8 కంటే ఎక్కువ రాలుబడి నిచ్చును.

* తెగుళ్ళు తక్కువ

* పూత ... రు.

విత్తనములు అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి

బాబూస్ సీడ్ ఫారం

P. O పోతునూరు, విజయవాడ

రేణిగుంట-మద్రాసుపాసింజర్‌కు ఘోరప్రమాదం:20మందిమృతి

80మందికిపైగాగాయాలు

రేణిగుంట స్టేషన్లో దుర్ఘటన: పాసింజర్ రైలును గూడ్స్‌బండిఢకొన్న ఫలితం:ఒకబోగీధ్వంసం: 100 గజాల మేర రైలుమార్గం ఛిన్నాభిన్నం

(స్వకీయ విలేఖరి) తిరుపతి, మే 28:

రేణిగుంట స్టేషన్‌లో నిలబడివున్న రేణిగుంట—మద్రాసు పాసింజర్‌ను ఒక గూడ్సుబండి గుద్దుకొనడంవల్ల ఇరవై మంది ప్రయాణీకులు మరణించారు, సుమారు 80 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదం నేడు తెల్లవారగట్ల సుమారు 3_45 గంటలకు జరిగింది.

తీవ్రంగా గాయపడిన వారిలో 60 మందిని వెంటనే తిరుపతి జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

పాసింజర్ మొదటి బోగీ తుక్కు తుక్కు అయిపోయింది. గుడ్స్ డీసెల్ ఇంజన్ క్రిందపడి కొంత మంది నలిపోయారు, వందగజాల పొడవున రైల్వేలైను దెబ్బతింది.

ఢిల్లీనుంచి నేటి మధ్యాహ్నం మద్రాసు చేరిన రైల్వే ఉపమంత్రి శ్రీ రోహన్‌లాల్ చదువేది వెంటనే ఈ ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లారు. ఉపమంత్రి వెంట రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. డి. ఖాడీల్‌వాలా కూడా ఉన్నారు.

ఆ సమయంలో రేణిగుంట మద్రాసు పాసింజరుకు ఇంజన్‌లేదు. డీసెల్ ఇంజన్‌తో ఉన్న గుడ్స్‌బండి, పాసింజర్‌కు చెందిన ప్రయాణికుల పెట్టెను ఢీ కొంది. ఇందువల్ల పాసింజరు మొదటి బోగీ తుక్కు తుక్కు అయింది.

గుడ్స్‌బండి గట్టిగా ఢీకొనడంవల్ల పాసింజర్ రైలు పెట్టెలలోని అనేకమంది ప్రయాణికులు తొలి పెట్టెల బయట పడిపోయారు. గుడ్స్‌బండి డీసెల్ ఇంజన్ క్రిందపడి కొందరు ప్రాణాలను కోల్పోయారు.

వందగజాలకు పైగా పొడవున రైలు మార్గం పాడయింది.

ఈ ప్రమాదం జరిగిన సమయంలో ప్లాట్‌ఫారంపై రేణిగుంట మద్రాసు పాసింజర్, రేణిగుంట—రాయచూర్ పాసింజర్ ఉన్నాయి. ఈ రెండు రైళ్లు చెరొక మార్గాన బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నాయి.

అర్కోణం, నందలూర్‌లనుంచి డాక్టర్లతోను వైద్య పరికరాలతోను మూడు కోచీలు రేణిగుంట చేరాయి. తీవ్రంగా గాయపడిన అరవై మందిని ముందుగా విడదీసి, అంబులెన్సులలో వారిని తిరుపతి జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

స్వల్పంగా గాయపడిన వారికి అక్కడి అక్కడే చికిత్స చేశారు. ప్రమాదం జరిగిన

(మిగతా 5 వ పేజీలో)

కంచికచర్ల కేసు అర్గురికి బెయిల్

హైదరాబాదు, మే 28: కంచికచర్ల (పరిజన యువకుని నజీవ దహనం) కేసులో నిందితులు ఏడుగురిలోను అర్గురికి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు పెలవు కాలపు న్యాయమూర్తి శ్రీ పి. కొండయ్య నేడు షరతులతో కూడిన బెయిలు ఇచ్చారు.

ఏడవ నిందితుడయిన బి. వెంకటేశ్వరరావు బెయిలుపై విడుదలకు దరఖాస్తు చేసుకోలేదు.

బెయిలు మంజూరుకాబడిన అర్గురు నిందితులలో ప్రతి ఒక్కరు, గన్నవరం మొదటి తరగతి జుడిషియల్ మేజిస్ట్రేటుకు సంతృప్తి కలిగించే విధంగా పదివేల రూపాయల మేరకు వ్యక్తిగత పూచీకత్తును అదే సొమ్ము మేరకు

(మిగతా 5 వ పేజీలో)

హిందూ మహాసముద్ర ప్రాంతం: భారత్ ఆసక్తి

వెల్లింగ్టన్‌లో ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

వెల్లింగ్టన్, మే 28: 1970 సంవత్సరాంతానికి మలేసియా, సింగపూర్‌ల నుంచి బ్రిటిష్ దళాల ఉపసంహరణ మూలంగా ఏర్పడే ఖాళీని భర్తీ చేసే ఉద్దేశం భారత్‌కు లేకపోయినప్పటికీ, ఆ ప్రాంతంలో జరిగే సంఘటనలన్నీ అది ఎంతో ఆసక్తితో వున్నదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ స్పష్టం చేశారు.

"ఇది విస్మయకరమైన ఆసక్తి మాత్రం కాదు. ఈ దేశాలలో జరిగే పరిణామాల ప్రభావం మనపై కూడావుంటుంది. అందుచేత మన ప్రయోజనాల దృష్ట్యా ఈ దేశాలలో ప్రతి ఒక్కటీ పటిష్టంగా వుండవలసివుంది. అని శ్రీమతి గాంధి అన్నారు.

ఎటువంటి ప్రమాదాన్నయినా ఎదుర్కొనడానికి ఈ దేశాలకు, రాజకీయ పటిష్టత అత్యావశ్యకమని ఆమె ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

విజయవాడ మే 28

నేటి అత్యధిక ఉష్ణోగ్రత 109 డిగ్రీలు (ఫారన్‌హీట్) ఉన్నది.

99 మంది సిబ్బందితో

అమెరికా అణ్వస్త్ర జలాంతర్గామి గల్లంతు

వాషింగ్టన్, మే 28:

అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రయాణం చేస్తూ జాడ తెలియకుండాపోయిన అమెరికా అణుజలాంతర్గామి "స్కార్పియన్"ను వెతకడానికి నౌకలు, జలాంతర్గాములు, విమానాలు హుటాహుటిన సంసిద్ధమయినవి.

"స్కార్పియన్" జలాంతర్గామి నార్‌ఫాక్ స్థావరానికి (వర్జీనియా) చేరవలసిన గడువు దాటి ఏడు గంటలు గడచినందున, తప్పిపోయిన ఈ జలాంతర్గామి కోసం రక్షణశాఖ అధికారులు వెంటనే అన్వేషణ ప్రారంభించారు.

మధ్యధరా సముద్రంలో పహరాచేసిన అమెరికా ఆరవ నౌకాదళంతో చేరి 'స్కార్పియన్' నౌకావిన్యాసాలు జరిపింది. ఆ తర్వాత స్వదేశానికి బయలుదేరింది. ఈ జలాంతర్గామి నుంచి చివరిసారిగా మే 21వ తేదీన వర్తమానం అందింది. అప్పటి నుంచి సమాచారంలేదు. జలాంతర్గాములు ప్రయాణం చేసే సందర్భాలలో వర్తమానాలు రాకపోవడం మామూలు పద్ధతే.

కాని యిది నార్‌ఫాక్ స్థావరానికి భారతకాలమానం ప్రకారం నిన్న రాత్రి 10—30 గంటలకు చేరవలసి వున్నది. కాని ఈ గడువు దాటి ఏడు గంటలు గడిచింది. 'స్కార్పియన్'లో అధికారులు, సిబ్బంది మొత్తం 99 మంది వున్నారు.

మధ్యధరా సముద్ర ప్రాంతంనుంచి ఇది గత ఫిబ్రవరి 15వ తేదీన బయలు దేరింది. 3075 టన్నుల బరువుగల ఈ జలాంతర్గామి కమాండర్ ఫ్రాన్సిస్ ఎ. స్టాటరీ. ఇది 27 నాట్ల వేగంతో వెళ్ళగలదు. ఇది 1960 జూలై 29వ జలప్రవేశం చేసింది. ఈ జలాంతర్గామి పొడవు 447.5 అడుగులు.

సహకారోద్యమంలో:

అధికారప్రమేయం తొలగించేప్రశ్న లేదు

ఏలూరుసభలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

ఏలూరు, మే 28:

ఆంధ్రప్రదేశ్‌లో సహకారోద్యమం నుంచి అధికార ప్రమేయం తొలగింపు ఉద్దేశం ఎంతమాత్రం లేదని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ స్పష్టంగా ప్రకటించారు.

అటువంటి సూచన అర్థరహితమని, అధికారులు, అనధికారులు సమర్థంగా పనిచేయడం అవసరమని ఆయన ఏలూరు సహకార సెంట్రల్ బ్యాంకు స్వర్ణోత్సవములకు ప్రారంభోత్సవం చేస్తూ వివరించారు.

రాష్ట్రంలో సహకారోద్యమం అభివృద్ధికి కృషిచేయవలసిందిగా కేంద్ర సహకార సమాజాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామి ఇచ్చిన సలహాను పాటించవలసి నదిగా ఈ ఉత్సవములకు హాజ

(మిగతా 2 వ పేజీలో)

బొంబాయివద్ద విమానం కూలి 29మంది దుర్మరణం

ఆమ్‌స్టర్‌డామ్‌వెడుతున్న ఇండోనీసియాజెట్ ఆకాశంలోనే పేలిపోయినకారణంగాదుర్ఘటన

బొంబాయి, మే 28:

ఇండోనీసియా 'గరుడ విమానసంస్థ'కు చెందిన జెట్ విమానం నేటి తెల్లవారుఝామున ఇక్కడికు 40 కిలోమీటర్ల దూరంలో కూలిపోవడంతో అందులో ప్రయాణంచేస్తున్న మొత్తం 29 మంది సిబ్బందితోసహా దుర్మరణం పాలయ్యారు.

విమానం ఆకాశంలోనే పేలిపోవడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు ప్రత్యక్షంగా చూసినవారు చెబుతున్నారు.

కరాచీ మీదుగా ఆమ్‌స్టర్‌డామ్ వెళ్లవలసి వున్న కొరనాడో జెట్ విమానం నేటి తెల్లవారు జామున 2—24 గంటలకు శాంతాక్రజ్ విమానాశ్రయంనుంచి బయల్దేరింది.

అయితే బయల్దేరిన ఏడు నిముషాలకే విమానాశ్రయంతో దాని సంబంధాలు తెగిపోయాయి. విమానం పశ్చిమ రైల్వేలోని నల్లాసోపారా రైల్వే స్టేషన్‌కు రెండుమైళ్ల దూరంలో గల బిలాల్‌పారా గ్రామంవద్ద కూలిపోయింది. విమానంలో ప్రయాణం చేస్తున్న 29 మందిలో 14 మంది విమాన సిబ్బంది వున్నారు. ప్రయాణికులలో అర్గురు బొంబాయిలోనే విమానం ఎక్కారు. అందులో కరాచీ వెడుతున్న మహిళలు నలుగురు వున్నారు.

బొంబాయిలో ఎక్కిన ప్రయాణికులలో డచ్చి జాతీయుడు శ్రీ డి. ఇ. జాకబ్ బోయర్ (వయస్సు 48) భారతీయ ఇంజనీర్ శ్రీ కె. ఎఫ్. అనితా (వయస్సు 64) వున్నారు. శ్రీ అనితా కలూరో వెడుతున్నారు. ఈ విమానం బొంబాయిలో బయల్దేరిన నిమిషట కరాచీలో అగవలసివుంది. ఇందులో నారుమంది ప్రయాణం చేయవచ్చు.

విమాన ప్రమాదం గురించి ఇక్కడి విమానాశ్రయం కంట్రోల్ అధికారులకు నేటి తెల్లవారు జామున 4—30 గంటలకు తెలిసింది. పశ్చిమ రైల్వే పోలీసు కంట్రోలు రూము అధికారులు ఈ ప్రమాదం గురించి విమానాశ్రయం అధికారులకు తెలియజేశారు. కంట్రోలు రూము అధికారులకు నల్లాసోపారా రైల్వే స్టేషన్ మాస్టర్ ప్రమాదాన్ని గురించి వర్తమానం పంపారు.

జెట్ విమానం ఏడోరన్ వే మీదుగా పశ్చిమ దిశకు ఎగిరి వెళ్లిందని, అయితే కొంచెం నిముషాలలోనే అది సంబంధాలను కోల్పోయిందని విమానాశ్రయం అధికారులు తెలిపారు.

(మిగతా 5 వ పేజీలో)

విమాన శిథిలాలు పడి గ్రామస్తులు పలువురికిగాయాలు

బొంబాయి, మే 28 — నల్లాసోపారా రైల్వే స్టేషన్‌కు రెండు మైళ్ల దూరంలో బిలాల్‌పారా గ్రామం వద్ద నేటి ఉదయం కూలిపోయిన గరుడ జెట్ విమానం నుంచి మండుతున్న ఇంధనం చింది మీదపడిన కారణంగా 17మంది గ్రామస్తులకు గాయాలు అయినవి. యిందులో యిద్దరి పరిస్థితి విషమంగా వుంది.

పి.టి.ఐ. విలేఖరి నేటి ఉదయం శీఘ్రప్రమాద ప్రాంతాన్ని సందర్శించారు. విమానం భాగం ఒకటి మండిపోయి ఒక పొలంలో కూలిపోవడంతో అక్కడ 20 అడుగుల లోతు గుంట

(మిగతా 5 వ పేజీలో)



మానవ హృదయం కరుణామృత ప్రపూరితమని నిరూపించే నిరుపమాన చిత్రం!

5వ వారం

తప్పక చూడండి!

శ్రీ ఉదయశ్రీ పిక్చర్స్ వారి

అమాయకుడు

దర్శకత్వం: అద్దాల నారాయణరావు
సంగీతం: బి. శంకర్

కనుపించుట లేదు

చి: చంద్రమోహన్ వయసు 24 సం. నీవు యింట్లో చెప్పకుండావెళ్ళి రెండు నెలలు అయినది. నీవు ఎక్కడవున్నా బయలుదేరి రాగలవు. లేదా పుత్తరమైనా వ్రాసిన దేనువన్ని తీసుకొని రాగలను. నీవు నీవిని చేసిన మాకు యిష్టమే. నీ వివాహ విషయములో నీయిష్ట ప్రకారం చేసెదము. గనుక వెంటనే రాగలవు. పై పోటోలోవున్న పిల్లవాని గురించి ఆచూకీ తెలిసినవారు యీ క్రింది అడ్రసుకు తెలియపరిచిన తగిన బహుమతి యివ్వగలము.

మేకా మాధవరావు & సన్సు
క్లాత్ మర్చంట్స్, ఖమ్మం.

కావలయును

టి. యం. రావు హైయర్ సెకండరీ స్కూలు, భట్టిప్రోలు (గుంటూరు జిల్లా)
కూ స్కూలులో నవనియోగానికు, ఇంగ్లీషు, హోమ్‌సైంటిక్సు, నేచురల్ మరియు ఫిజికల్ సైన్సు, తెలుగు పోస్టుగ్రాజ్యుయేట్సు, గ్రేడ్ II తెలుగుపండితులునుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతగలవారు క్రైనింగు పొందినవారూ పొందకపోయినవారూ తేదీ 30—6—68 లోపల ప్రెసిడెంట్ లేక పెక్రటరీగారికి పంపుకొనవచ్చును. తమ అప్లికేషను నకలును డి. ఇ. ఓ. గారికి గుంటూరునకు పంపించవలెను. ఇంటర్వ్యూ 5—7—68తేదీనజరుపబడును. ఇంటర్వ్యూ తేదీ మరల జరుపబడదు. జీతములు, భత్యములు డిపార్ట్‌మెంటల్ రూల్సు ప్రకారం ఇవ్వబడును. "హెడ్‌మాస్టరు" 27-5-68

తంతి తపాలా శాఖ

నెం. పి ఎస్—139/68—69 భారత అధ్యక్షుని తరపున ది మేనేజర్, టెలిగ్రాఫ్ వర్క్‌షాప్సు, జబల్‌పూర్, మధ్యప్రదేశ్ వారిచే పబ్లిసిటీస్ నెం.1326/1968 ప్రకారము 45×80×1500 ఎంఎం సైజు గల ఫోర్‌వుడ్ చెక్కలు, కొయ్య ముక్కలు5866 నంబర్లు కొమగోలు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సరఫరా చేయుటకు ఆసక్తి గల సంస్థలు తమ లెటర్‌హెడ్ పైన అడ్డుచున రేటును, షరతులను, నిబంధనలను తెలియనరున్నూ, అసిస్టెంట్‌మేనేజర్ (ఎస్‌టి), టెలిగ్రాఫ్ వర్క్‌షాప్స్, జబల్‌పూర్(మ. ప్ర) వారికి 19—6—68 తేదీలోగా చేరునట్లు పంపవలెను. టెండరుతో పాటు యిటీ సరి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జత పర్చవలెను. టెండర్లు అదేరోజు ఉ 10—30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరవబడును. davp 710 (111)/68

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

టెండరు నోటీసు.

గోధుమపొట్టు అమ్మకము

ఢిల్లీ, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కేరళ మద్రాస్ రాష్ట్రములందలి వివిధ ఫ్లోర్ మిల్స్‌నందు నిల్వవున్న గోధుమ పొట్టు "ఉన్నది ఉన్నట్టే ఉన్నచోటనే", అనువర్తతి మీద కొనుటకై 1968 జూన్ 3 వతేదీన లేక అంతకుముందుగా చేరునట్లు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు 1968 జూన్ 4వ తేదీన ఉ. 11 గంటలకు తెరువబడును. టెండర్లు తెరుచునప్పుడు టెండరర్లు హాజరు కావచ్చును. ఇందులో ఆసక్తి గలవారు ధరావత్తు క్రింద రు. 1000 (వెయ్యి రూపాయల మాత్రం) రొఖముగా లేక న్యూఢిల్లీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించబడునట్లు బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా టెండరులో చెల్లించవలెను. అట్లు చెల్లించనివారి టెండర్లు పరిగణింపబడవు. టెండరు ఆమోదింపబడిన టెండరరు, మేనేజరు, (ఎస్ ప్రొడక్ట్సు), ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ, వారి మండి ఉత్పత్తులు పట్టిన ఒక వారములోగా పూర్తి మొత్తము చెల్లించవలెను. వీరు యే కారణములు తెలుపకయే ఏ టెండరునైన లేక అన్ని టెండర్లనైన పరికరించు అధికారము కలిగి యున్నారు. స్థానిక పన్నులు మరియు ఇతర పన్నులు వున్నచో అదనముగా వాటిని చేయబడును. నిర్ణీతకాలములోగా విజయము పొందిన టెండరరు పూర్తి మొత్తము డిపాజిటు చేయలేకపోయిన యెడల, అతను చెల్లించిన డిపాజిటు డబ్బు పూర్తిగా భుక్తపరచుకొనబడును. ఈ గోధుమ పొట్టు విక్రయమునకు సంబంధించిన టెండరు ఫారము, టెండరు షరతులు మరియు నిబంధనలు 1968 జూన్ 2వ తేదీ వరకు ఉచితముగా పొందవచ్చును.

ఓ. ఎస్. వాజ్‌పాయ్,
మేనేజరు(పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్),
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,
1,బహదూర్ షా జఫర్‌మార్గ్, న్యూఢిల్లీ,—1

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar. Vijayawada-3 Editor: S. Sambhu Prasad Phone Vijayawada 5667 5226

బహిరంగ నోటీసు

పబ్లిక్ బిల్డింగ్సు, ప్లోర్ మిల్సు నెం. 3, నార్బువాల్‌రోడ్, మద్రాస్—1. నందు లోడు ఫ్లాస్టులైన శ్రీ పి. సుబ్బరాయులుచెట్టు 1968 ఏప్రిల్ 1వ తేదీ నుండి, 8నెలరు అలు నందున అది మొదలు యింకు ఫ్లాస్టులుగాలేరని ఇందు నంబంధించిన వారందరికి తెలియజేయడమైనది.

బలరామకృష్ణ ప్లోర్ మిల్సు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - కలుత్తా

డైరెక్టర్ జనరల్ వారిచే జబల్‌పూర్‌లోని వెహికల్ ఫ్యాక్టరికి ఈ క్రింది బిడ్డులకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) ఏర్ కంప్రెసర్లు— ఫ్రిజ్‌బ్యూషన్ ఫైనరైట్స్‌లో జూ పూర్తిగా. (2)నాబర్ కూలింగ్ టుబ్స్, (3) ఎమర్జెన్సీ బకర్ జనరేటింగ్ సెట్ 250 కి.వా. (4)కాస్టింగ్ ప్లాంట్. వివరములకు 29—5—1968 తేదీగల ఇండియన్ రోడ్ జర్నల్ చూడవలెను. davp 685(92)/68

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ

టెండరు నోటీసు

విజయవాడ మరియు గుంటూరు పట్టణములలో పశువుల హాస్పిటల్ ఆవరణలో నున్న మీట్ షాపులలో సీమవందిమాంస అల్పాహారశాలలనడుపుటకు సీలువేసిన టెండర్లు 20—6—68 తేది సా: 5 గంటలలోగా కోరబడుచున్నది.

టెండరు ఫారములు, నియమనిబంధనలు ఈ దిగువవారివద్ద నుంచి 5—6—68 తేది లోపుగా రు: 2—10పై, సివియా ర్డరు ద్వారా పంపి పొందవచ్చును.

జనరల్ మేనేజరు,
రీజనల్ పెకన్‌ఫ్యాక్టరీ, గన్నవరం.

నేషనల్ రీసర్చి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రఫెర్సు: Advt. No. DAVP - 778(1) 68—ఈ పత్రికలో యిదివరకు ప్రకటించబడి: ది. హైదరాబాద్, నేషనల్ రిసర్చి లేబరేటరీ ఆవరణలోగల ఆక్టివేటెడ్ కార్బన్సు తయారుచేయు వర్కింగ్ ప్లాంటు అమ్మకమునకు టెండర్లు తంతుకొను గడువు 5—6—68 తేది వరకు పొడిగించబడినది. మండీహౌస్, రైటన్‌రోడ్, న్యూఢిల్లీ యందు గల కార్పొరేషన్ ఆఫీసునందు టెండర్లు 7—6—68తేది ఉ: 11 గంటలకుహాజరై యున్న టెండరర్లు లేక వారి ప్రతినిధులు యెదుట పెక్రటరిగారిచే తెరువబడును.

davp. 778(3)/68

కావలయును

శ్రీ యం. ఆర్. అప్పారావు బహుద్దూర్ కాలేజి ఇండస్ట్రియల్ ట్రైనింగుస్కూలు, గుంటూరు.

సదరు పాటశాల 1962వసంతంలో స్థాపింపబడి శ్రీ ప్రభుత్వము వారిచే 1963 సం: రికిస్థానము పొంది నేర్పరులైన ఉపాధ్యాయునుచే నడుపబడుచున్నది. ఇందు కట్టెపని, డ్రస్ మేకింగు, మొదలగు కుట్టు పనులలో బాలికలకు తర్ఫీదులు యివ్వబడు చున్నది. ఇది రెండు సంవత్సరముల కోర్సు. 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన బాలికలకు మాత్రమే ఇందు ప్రవేశ అర్హతలు గలవు. చేరదలచినవారు 1968 సం: జూన్ నెల నుండి ధరఖాస్తులను పంపుకొనవలెను. తే: 17—6—1968 సం: తేదీ నుండి జూన్ నెలాఖరు వరకు చేర్చుకొనబడుతురు. స్కూలుఎటాచ్డ్ హాస్టలునందు ఉచిత భోజన వసతులుగలవు. టి.టి.సి. అయిన యిద్దరు ఉపాధ్యాయినులు, ఒక మేట్రన్ కావలెను. రెండు సంవత్సరముల కోర్సు పూర్తి చేసిన వారికి శ్రీ టెక్నికల్ డైరెక్టరువారిచే మంజూరు చేయబడిన సర్టిఫికేట్సులు యివ్వబడును. యస్. అర్జునుడు,
మెనేజరు &కరస్పాండెంటు, గుడివాడ (కంకిపాడురోడ్డు),కృష్ణాజిల్లా.2—5—68

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్

టెండరు నోటీసు

"సదరన్ రైల్వే కెనాల్ మీదుగా వంతెన నిర్మించు పనికై అనుభవమున్నగల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములో సీలు చేసిన టెండర్లు, చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారిచే 3—7—1968 తేదీ మ. 3 గంటలవరకు అందుకొనబడి, అదే రోజు మ. 3—05 గంటలకు టెండరు కమిటీ వారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనిచేయు యే దినమునందైనను టెంటరు సెట్టు ఒకటికి రు. 2 (రెండు రూపాయలుమాత్రం) వంతున ఫైనాన్సియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్సు ఆఫీసరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారికి చెల్లించి పొందిన రశీదును దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టుట్రస్టు వారికుండి పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు యేండ్ల లోపూ ఇటువంటిపనులకు రు.2,40,240, నిలువను తక్కువగాకూడా చేసినట్లు తగిన బుజువును దరఖాస్తులోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపర్చి పంపనియెడల టెండరు ఫారములు వారీచేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు. 2/— (రెండు రూపాయలు మాత్రం) స్టాంపింగు మరియు పోస్టు ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం : రు. 2,40,240/—

చీఫ్ ఇంజనీర్.

ఫ్రాన్స్‌లో జూన్ 16న జనవాక్య సేకరణ

ఫ్రెంచి మంత్రివరం నిర్ణయం

పారిస్, మే 28 — అర్థిక వ్యవస్థను, ఫ్రెంచి విశ్వవిద్యాలయానికి సంబంధించిన సమస్యలను కార్యక్రమంపై జూన్ 16వ తేదీన జనవాక్య సేకరణ జరపాలని ఫ్రెంచి మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ జనవాక్య సేకరణ ప్రతిపాదనను అధ్యక్షుడు చార్లెస్ డిగాల్ గత శుక్రవారంనాడు రేడియో ప్రసంగంలో ప్రకటించారు.

ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం జనవాక్య సేకరణలో నెగ్గితే అదే శాసనసభవుతుందని, అప్పుడు ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుపరచగలదని డిగాల్ పేర్కొన్నారు.

ఫ్రాన్సులో సాంఘిక పరిస్థితిని గురించి చర్చించేందుకు పార్లమెంటు నేటి మధ్యాహ్నం సమావేశం జరుపుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ జాలెట్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు దేశ పరిస్థితిపై ప్రకటనలు చేయుగలరనికూడా తెలియవచ్చింది.

తిరుపతి-అమలాపురం, కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 28 : జూన్ మొదటి తేదీనుంచి రోడ్డు రవాణా సంస్థవారు అదనంగా రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడుపుతున్నారు.

తిరుపతి—అమలాపురం : ఏయూ విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు. తిరుపతిలో ఎక్స్‌ప్రెస్ బస్సు సాయంత్రం మూడు గంటలకుబయలుదేరి మరురోజు ఉదయంఎనిమిది గంటలకుఅమలాపురంచేరుతుంది. అమలాపురంలో సాయంత్రం రెండు గంటలకు బయలుదేరి మరురోజు ఉదయం ఏడు గంటలకు తిరుపతి చేరుతుంది. ప్రయాణానికి వార్జీరు. 25

కడప—విజయవాడ : ఏయూ వాణిపెంట, పొరుమామిళ్ళ, కంభం, మార్కాపురం నర్సరావుపేట.

కడపలో ఎక్స్‌ప్రెస్ బస్సు రాత్రి ఎనిమిది గంటలకు బయలుదేరి మరురోజు ఉదయం ఆరు గంటలకు విజయవాడ చేరుతుంది. విజయవాడలో రాత్రి ఎనిమిది గంటలకు బయలుదేరి ఉదయం ఆరు గంటలకు కడప చేరుతుంది. ప్రయాణపు భార్జీలు. 15.80.

వివాహం

విజయవాడ, మే 28 : విజయవాడలోని దుర్గాభవన్, ప్రాంపంటురు శ్రీ కె. నారాయణరావు కుమార్తె కుమారి విశాలాక్షికి మంగళూరు వాస్తవ్యులు శ్రీ ఎ. శ్యామారావుకు మారుడు శ్రీ ప్రభాకరరావుకు బాదరబెట్టు, బెల్లూరు (ఉడిపి)లో వైభవంగా వివాహం జరిగింది.

ఈ సందర్భంలో విజయవాడ రైస్ మిల్లర్సుహాలులో 26వ తేదీ సాయంత్రం అతిథులకు తేనీటివిందు జరిగింది. అనేకమంది ప్రముఖులు విచ్చేసి ఎదారవారులను ఆశీర్వదించారు.

టీచర్లు కావలెను

పరాశరభారతి కాన్వెంటులో పని చేయుటకు ముగ్గురు ఉపాధ్యాయులు కావలెను. అర్హతలు: (1) సెకండరి గ్రేడు (క్రైనింగు లేక B. Ed., (2) హిందీ, ప్రాథమిక సంస్కృతము బోధించగలిగినవారికి ప్రాముఖ్యత యివ్వబడును. స్వదస్తూతితో (మార్కులాబ్జితో) దరఖాస్తులు 7—6—68 లోగా చేరునట్లు పంపవలెను. స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు రావలసియుండును.

కరస్పాండెంట్, పరాశరభారతి, సింగరాయకొండ (పి. ం.) నెల్లూరు జిల్లా.

నమ్మకముతో వాడండి
వజ్రముతో & నగలు
హామీగల 22క్యారెట్ బంగారు
కలిపిలేని వజ్రములు
వీకంసీ జ్యూయలర్స్
వర్క్ కొనండి
స్థాపితం : 1893
112, తేలాబోర్డ్, మద్రాస్1
సెకండ్ షోరూం
పని వేళలు ఉ: 9—1 &
సా:3—7, ఆదివారం సెలవు.

EDUCATIONAL

విజయా వకాశాలు

విజయవాడకి మూలం పిరాపు మెరుగని కృషి అని నిరూపించే పనిలో "ఇ" నుండియే "శాంతి" అభ్యర్థులుగా పీకంటరికి స్కై. బ్యాచులోకి ప్రవేశం. నిష్ణాతులుగా తీర్చిదిద్ద నిష్ణాత ప్రదేశం. నిష్ణ మెయ్యు స్థాపించి నేడు 603 మంది విద్యార్థులలో 32 మంది ఉపాధ్యాయులతో 4 కాలేజీలుగా, 4 హాస్టలులో, లేబోరేటరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తోడు రిక్రా పొకర్యంతో మీయందరి సహకారంతో నడుస్తూన్న శాంతా ట్యుటోరియల్ కాలేజీలు పిన్ 1522, బ్రాడిపేట, గుంటూరు—2.

రాష్ట్రపతి ఫ్రాన్సు పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, మే 28 - రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ఫ్రాన్సు పర్యటన వాయిదా పడింది. మొదట నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి జూన్ 4నుంచి 7 వరకు ఫ్రాన్సులో పర్యటించవలసివుంది.

అధ్యక్షుడు డిగాల్ అధ్యాన్ని పురస్కరించుకుని భారత రాష్ట్రపతి జరుపవున్న పర్యటనను మరో తేదీకి వాయిదా వేయాలని భారత్—ఫ్రాన్సు ప్రభుత్వాలు పరస్పరం అంగీకారంతో నిర్ణయించాయని అధికార ప్రకటన వెలువడింది.

—:o:—

భారత ప్రధాని నేడే మలేసియా రాక

ఆర్థిక సహకారంపై చర్చలు జరిగే సూచన

కౌలాలంపూర్, మే 28 : భారత్, మలేసియాలమధ్య ఆర్థిక సహకారం పెంపొందడానికి కొత్త అవకాశాలను గురించి అన్వేషణ జరుగుతుంది. భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు బుధవారం ఇక్కడకు రానున్నారు. ఈమె నాలుగురోజుల పాటు వుంటారు. నాలుగురోజుల పర్యటన సందర్భంలో శ్రీమతి, ఇందిరాగాంధి, మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌లు రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారం పెంపొందించే విషయంపై చర్చలు జరుపుతారు.

రెండు దేశాలు సమిష్టిగా నిర్ణయములు స్వీకరించడానికిగల అవకాశాలపై ప్రధానంగా చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

ఇదిగాక ఆగ్నేయాసియా పరిస్థితి, వియత్నామ్, బ్రిటిష్ దళాల ఉపసంహరణ తర్వాత పరిస్థితి గురించి కూడా వీరు సంభాషణలు జరుపుతారు.

శ్రీమతి గాంధి కౌలాలంపూర్‌లో ఉండగా ఆగ్నేయాసియా దేశాలలోని నలుగురు భారత రాయబారులు, ఇద్దరు హైకమిషనర్లు ఆమెను కలుసుకుంటారు.

రేణిగుంట ప్రమాదం దర్యాప్తు

మద్రాసు, మే 28 : రేణిగుంట స్టేషనులో రేణిగుంట ప్యాసెంజర్‌కు జరిగిన ప్రమాదంపై రేపు బెంగుళూరుకు చెందిన శ్రీహెచ్. ఎస్. హార్ట్ రైల్వేభద్రతల అదనపు కమిషనర్ దర్యాప్తు జరుపుతారు.

ఈనెలలోనే ఆంధ్రప్రదేశ్‌లో యిట్టి ప్రమాదం జరగటం యిది రెండవసారి.

—:o:—

హైదరాబాద్, మే 28 : మే 11 తో అంతమయిన వారంలో రాష్ట్రంలో మునగిరికి కలరా అగ్గిరిలింది. మరణాలు రేపు. 28 మందికి మళ్ళీ తగిలి 9 మంది మరణించారు.

బీహార్ విధానసభలో ప్రతిపక్షం వాకౌట్

పాట్నా, మే 27 : ఉప ఎన్నికలకు సంబంధించిన అంశంపై నాయిదా తీర్మానానికి అనుమతి ఇవ్వడానికి నిరాకరించడం నిరసనగా నేడు బీహార్ విధాన సభలోని కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులంతా శ్రీ మంగర్‌లాల్ నాయకత్వాన వాకౌట్ జరిపారు.

నలుగురు జిల్లాలోని దాపూడ్‌నగర్ పోలీసుస్టేషను కింద ఉన్న ఒక గ్రామంలో మే 26న ఒక హరిజనుడు హత్య చేయబడినట్లు, ఎత్తిన నార్తిపై చర్చలు నాయిదా తీర్మానం ప్రవేశపెట్టడానికి అనుమతించాలని కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ ముంగర్‌లాల్ సభాధ్యక్షుని కోరారు.

—:o:—

భారత ప్రధాని నేడే మలేసియా రాక

ఆర్థిక సహకారంపై చర్చలు జరిగే సూచన

కౌలాలంపూర్, మే 28 : భారత్, మలేసియాలమధ్య ఆర్థిక సహకారం పెంపొందడానికి కొత్త అవకాశాలను గురించి అన్వేషణ జరుగుతుంది. భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు బుధవారం ఇక్కడకు రానున్నారు. ఈమె నాలుగురోజుల పాటు వుంటారు. నాలుగురోజుల పర్యటన సందర్భంలో శ్రీమతి, ఇందిరాగాంధి, మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌లు రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారం పెంపొందించే విషయంపై చర్చలు జరుపుతారు.

రెండు దేశాలు సమిష్టిగా నిర్ణయములు స్వీకరించడానికిగల అవకాశాలపై ప్రధానంగా చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

ఇదిగాక ఆగ్నేయాసియా పరిస్థితి, వియత్నామ్, బ్రిటిష్ దళాల ఉపసంహరణ తర్వాత పరిస్థితి గురించి కూడా వీరు సంభాషణలు జరుపుతారు.

శ్రీమతి గాంధి కౌలాలంపూర్‌లో ఉండగా ఆగ్నేయాసియా దేశాలలోని నలుగురు భారత రాయబారులు, ఇద్దరు హైకమిషనర్లు ఆమెను కలుసుకుంటారు.

అవసరమైతే సూపర్ బజార్లే ఉత్పత్తిని చేపట్టగలవు

కేంద్ర ఆహార సహాయమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 28

సూపర్ బజారులకు నరుకుల సరఫరాలో సహాయనిరాకరణ వైఖరిని ఉత్పత్తిదారులు అవలంబిస్తే సూపర్ బజారులే ప్రాసెసింగ్‌ను ఉత్పత్తిని చేపట్టగలవని కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎం. ఎస. గురుపాదస్వామి స్పష్టంచేశారు.

ప్రయివేటు రంగంలోని అస్తవ్యస్త వాతావరణాన్ని తొలగించటానికి సహకార సినిమయదారుల పుష్కరమం అవసరమని నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో సూపర్‌బజార్‌ను ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో యిది రెండవ సూపర్ బజార్.

ప్రారంభోత్సవానికి అనేక మంది హాజరైనందుకు యీ ప్రాంతంలో సూపర్‌బజారు ఏర్పాటుకావాలని ప్రజలు ఎంతగట్టిగా కోరుతున్నారో తెలుస్తున్నది. 12—15 లక్షల రూపాయలు పెట్టుబడితో ప్రారంభమయ్యే యీ సూపర్‌బజార్ పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతంవారి అవసరాలు తీర్చగలదు. ప్రస్తుతం యీ సూపర్‌బజార్‌ను నెలకు 1600 రూపాయల అద్దెపై ఒక ప్రయివేటు భవనంలో ఏర్పాటు చేశారు. సూపర్ బజార్ భవనానికై 14 లక్షల రూపాయలను భారత ప్రభుత్వం మంజూరు చేసింది.

ఉత్పత్తికి రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి అధ్యక్షత సహకార రంగంపై ప్రయివేటు రంగం పెద్ద పెట్టున పత్తిడి తెస్తున్నదని అన్నారు. సహకార రంగంలో కొన్ని లోపాలు వున్నప్పటికీ యీ రంగం ద్వారానే ఉత్పత్తి దారులకు, వినియోగదారులకు లాభం చేకూరుతుందని ఆయన అన్నారు.

ధరాలను తొలగించటానికై సహకార మార్కెటింగు సమాఖ్యకు, వినియోగదారుల సంఘాలకు అనుసంధానం ఏర్పడాలని మంత్రి కోరారు.

కేంద్ర మంత్రి శ్రీ గురుపాదస్వామి తమ ప్రసంగంలో సూపర్‌బజార్‌లలో విక్రయ సామర్థ్యం, నిర్వహణ ప్రకటనగా వుండాలని అన్నారు. విక్రయ సామర్థ్యాన్ని సూపర్ బజారులు ఎంతగానో అభివృద్ధి చేసుకొనవలసి వున్నదని ఆయన అన్నారు.

సూపర్‌బజార్ సంఘాలలో స్త్రీలకు ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వాలని ఆయన అన్నప్పుడు శ్రీ నిజలింగప్ప జ్యోతి వెలుగొని యిప్పటికే హైదరాబాద్ సూపర్ బజార్‌ద్వారా రెక్టర్స్ బోర్డులో యిద్దరు మహిళలు ఉన్నారని అన్నప్పుడు సభికులు పెద్ద పెట్టున నవ్వారు.

సూపర్ బజారుకు కేంద్ర సహాయం

ఆంధ్రప్రదేశ్‌లో సరికొల్పదలచిన ఆరు సూపర్‌బజార్లను త్వరలో ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. సూపర్ బజారుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహాయం చేయగలదని ఆయన హామీ యిచ్చారు.

అంతకు ముందు సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ ఇ. వి. రామిరెడ్డి స్వాగతోపన్యాసం యిచ్చారు.

సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. పురుషోత్తంనాయుడు సందర్భ సమర్పణ చేశారు.

'ఆర్. ఎస్. ఎస్. ను నిషేధించాలి'

శ్రీమతి సుభద్రాజోషి సూచన

న్యూఢిల్లీ, మే 28: జూన్ రెండవ తేదీన ఇక్కడ ప్రారంభం కానున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చించే మత కలహాల సమస్యపై ఎ. ఐ. సి. సి. సభ్యురాలు శ్రీమతి సుభద్రాజోషి ఒక సవరణగల నోటీసు సంపారు.

మతతత్వ, ఫాసిస్టు తత్వంతో వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ఈ సవరణలో కోరబడింది.

ఆర్. ఎస్. ఎస్. వంటి ఉపస్థానిక సంస్థలను తక్షణం నిషేధించాలని శ్రీమతిజోషి తన సవరణ తీర్మానంలో పేర్కొన్నది.

పండిత నెహ్రూ ఆశయాలకు అనుగుణమైన తత్వికదృక్పథం

భారత కార్మికవర్గం పెంపొందించుకోవాలని శ్రీ రఘునాథరెడ్డి ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 28 : పండిత నెహ్రూ ప్రజాస్వామిక సోషలిస్టు సిద్ధాంతాలను, భారతదేశం అభివృద్ధి కొరకు ఆయన చూపిన ఆదర్శాలను అనుగుణమైన తాత్విక దృష్టిని అలవరచుకోవలసిందిగా భారత దేశంలోని కార్మికులకు కేంద్ర పరిశ్రమల అభివృద్ధి కంపెనీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి పిలుపు ఇచ్చారు విజ్ఞప్తి చేశారు.

కార్మికులలో ఇట్టి తాత్విక దృక్పథం అలవడినప్పుడే వారి న్యాయమైన కోర్కెల కోసం పోరాడుటకు వారికి బలం చేకూరగలదని, సోషలిస్టు సిద్ధాంతంపై ఆధారపడిన సమాజ నిర్మాణ క్రమంలో వారికి ఆత్మవిశ్వాసం ఏర్పడుటం జరుగుతుందనీ, శ్రీ రఘునాథరెడ్డి తెలియజేశారు.

నిన్న సాయంకాలం నారాయణగూడాలోని ఐ.ఎన్.టి.యు.సి. హాలులో, భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు—శ్రీ నెహ్రూ శతజయంతి వర్ధంతి సందర్భంలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు సభ్యుడు, ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

ప్రజాస్వామిక సోషలిజంలోపై ఆధారపడిన భారత సమసమాజ నిర్మాణానికి శ్రీ నెహ్రూ శాస్త్రీయమైన తాత్విక దృక్పథంతో కూడిన ప్రణాళికకు ఏర్పరచారని శ్రీ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆయన అవసరము చాలా ఎక్కువగా ఉన్న, ప్రపంచం క్లిష్ట సమస్యల నెదుర్కొంటున్న సమయంలో ఆయన వెళ్లిపోవటం విచారకరం అన్నారు.

మహాత్మాగాంధి నెహ్రూలవంటి మహా నాయకులు ఉపదేశించిన నైతిక, సాంఘిక నియమాలను విలువలను పాటించినప్పుడే వారు ఎదిలి వెళ్లిన వారసత్వానికి సమంగ అర్థవంతం కాగల పని అయిన తెలియజేశారు. మానవులందరు సమానులనే సూత్రంపై శాంతియుతంగా న్యాయవ్యవస్థను నిర్మించుకొనటమే కర్తవ్యంగా భావించాలని అన్నారు.

పంతం, కులాల తేడాలనుబట్టి ద్వేషాలను, అసమానతలను పెంచుకొనటం అర్థంలేని పని. రామ్ అని పేరయితే నేమి, రహీం అయితేనేమి, అందరికీ వర్తించే ప్రవృత్తి సహజమైన న్యాయనిబంధనలు సమానమే అన్నారు. మనిషి పుట్టుకతో మతంలేదు. భాష లేదు ఇవన్నీ, సమాజం మనుష్యుల మనస్సులలో అంకురింపచేసే విభేదాలు, అని శ్రీ రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. అందుచేతనే స్వర్గీయ నెహ్రూ మత ప్రమేయంలేని లౌకిక వ్యవస్థ ఉండాలనీ, సమాజంలో సమైక్యత ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పదేపదే ఉపదేశించే వారు.

శ్రీ వెంకటస్వామి మాట్లాడుతూ, ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో శ్రీ నెహ్రూకు సన్నిహిత సంబంధం ఉండేదని, ఆయన సంతకంగల ఆఖరు పత్రం హైదరాబాద్‌లో ఐ.ఎన్.టి.యు.సి. సమావేశానికి పంపిన సందేశమే అని ఉండవచ్చునని ఆయన పేర్కొన్నారు. భారత్‌లో శాంతియుత పద్ధతిపై సామ్యవాద వ్యవస్థ నిర్మించటంలో అందుచేత, కార్మిక వర్గంపై ఇతోధికమైన బాధ్యత కలదని ఆయన పేర్కొన్నారు.

భారత్ సెంట్రల్ ఎలక్ట్రికల్స్ సంస్థ అఖిల ఆఫీసర్లసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీఅబ్దుల్ అలీమజూర్, శ్రీ హబీబుద్దీన్‌ఖాన్ (అలోస్య సైద్యశాఖ ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షుడు) శ్రీ గులాంసిద్దికీ, కార్యదర్శి, ఐ.ఎన్.టి.యు.సి. ఆర్థసైబింగ్ కార్యదర్శి శ్రీ కె.ఎం. ఖాన్, పబ్లిక్‌సుల్తాన్ టుబాకో కంపెనీ వర్కర్స్ యూనియన్, శ్రీ ఎస్. రాఘవాచారి, వివిధ యూనియన్‌ల తరపున శ్రీ నెహ్రూ స్మృతికి గౌరవంగా ప్రసంగాలు చేశారు.

శ్రీ జాతీ ఎందనసమర్పణచేశారు.

—:o:—

శ్రీ మాధవరెడ్డి ప్రమాణస్వీకారం

హైకోర్టు రోస్టర్ న్యాయమూర్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 28 : ఆంధ్

వేతన సమస్యపై ఒప్పందానికి ఫ్రెంచి కార్మికుల తిరస్కృతి

సమ్మె కొనసాగించాలనే నిర్ణయం: ప్రభుత్వంతో నాయకుల చర్చలు వృథా

పారిస్, మే 27:

పారిస్‌లో కార్మిక నాయకులు తాము ప్రభుత్వంతోను, యజమానులతోను జరిపిన శిఖరాగ్ర చర్చల ఫలితాలను ప్రకటించిన మీదట నేడు ఫ్రాన్స్‌లోని వివిధ ఫ్యాక్టరీల కార్మికులు సమ్మె కొనసాగించాలన్న నిర్ణయానికి వచ్చారు.

వారాంతంలో పారిస్‌లో జరిగిన చర్చల ద్వారా కుదిరిన పరిష్కారాన్ని సమ్మె చేస్తున్న కార్మికులు ఆమోదించకపోయినట్లయితే, "ఇప్పటి విషయమిక్కడ, నిన్న పరిస్థితి ఏమిటో" మారే ప్రమాదముందని పారిస్‌నుంచి వెలువడు తున్న మితవాద దినపత్రిక లీమాండే హెచ్చరించింది.

నేటి మధ్యాహ్నం, నేటిరాత్రి "శాంతి యుతమైన" జాతీయ ప్రదర్శనలకు జాతీయ విద్యార్థిసంఘం పిలుపు ఇచ్చింది.

ఈ ప్రదర్శనలలో వినియోగానికి తీవ్రవాదులు ఆయుధాలు సిద్ధంచేసినట్లు తెలుస్తున్నదని అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ హెచ్చరించింది. అయితే తమ ఇష్టానుసారంగా ఈ ప్రదర్శనలకు అనుమతి ఇవ్వజాలనిదిగా స్థానిక అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిసింది.

పారిస్‌లో దక్షిణ ప్రాంతంలో విద్యార్థులు నేటి మధ్యాహ్నం పూర్తిగేంపు జరిపారు. అయితే ఈ ప్రదర్శనవల్ల రక్తపాతంతోకూడిన కొత్త అల్లర్లు రేకెత్తే అవకాశం కలదుకనుక, ఈ ప్రదర్శనలో పాల్గొనవలదని కమ్యూనిస్టుపార్టీ, సి. జి. టి. తమ అనుచరులను హెచ్చరించింది.

సి. ఎఫ్. డి. టి., సోషలిస్టు నాయకత్వాన గల కార్మికసమాఖ్య పారిస్ శాఖలు పారిస్ విద్యార్థుల రేంపులో పాల్గొనవలసిందిగా కోరినవి. సమ్మె విషయంపై జరిగిన చర్చల ఫలితాలను ప్రజలకు తెలియజేసేందుకు, ప్రజల కోర్కెలు వెల్లడించే అవకాశం కలుగజేయడానికి పారిస్‌లోని 12 ప్రాంతాలలో మీ. జి. టి. సమావేశాలు జరిపింది.

ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా ఆత్యవసర చర్చలు జరపాలని సూచిస్తూ, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్టెర్ రోచే, కమ్యూనిస్టేతర వామపక్ష సమాఖ్య అధ్యక్షుడుశ్రీ ఫ్రాంకోయిస్‌మిట్టరాండ్‌కు ఈరోగా ఒక సందేశం పంపారు.

"జనవాక్య సేకరణ ప్రతిపాదనను ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ఆమోదించడంలేదు" అని శ్రీ రోచే తమ సందేశంలో తెల్పారు. "గాలిన్ అధికారాన్ని తొలగించి, కనీస కార్యక్రమం ప్రాతిపదికగా కమ్యూనిస్టుపార్టీ పాల్గొనగల డెమోక్రాటిక్ యూనియన్ ప్రభుత్వం ఏర్పరచాలని అది సూచిస్తున్నది. ఈ కార్యక్రమం సమ్మె చేస్తున్న 90 లక్షలమంది కార్మికుల ముఖ్యమైన కోరికలను నెరవేర్చేదిగా ఉండాలి. ఆధునిక డెమోక్రాటిక్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి. ఈ వాగ్దానాలను వెంటే ఉమ్మడిగా చేయవచ్చు. మనం ఒక ఒప్పందానికి రాగానే, మన ప్రతిపాదనలను అలరచవలసిందిగా ఫ్రెంచి ప్రజానీకానికి విజ్ఞప్తి చేయవచ్చు" అని ఆయన వివరించారు.

మంత్రివర్గం నేటి మధ్యాహ్నం సమావేశమై ఫ్రెంచి విశ్వవిద్యాలయం, ఆర్థిక వ్యవస్థల సంస్కరణకు ఒక ముసాయిదా చట్టాన్ని రూపొందించింది. దీనిపై జూన్ మాసంలో జనవాక్యాల సేకరిస్తారు.

ప్రస్తుతం సమ్మె జరుపుతున్న 80 లక్షల మందికిపైగా కార్మికుల యొక్క అభ్యర్థనను తిరస్కరించాలని ఫ్రెంచి ప్రభుత్వం నేడు భారీ ఖర్చుతో కూడిన పన్నుల పొకర్యాల కల్పనకు సంసిద్ధత తెలిపినప్పటికీ, దేశంలోకల్లా అతి పెద్దదైన రెనాల్ట్ ఫ్యాక్టరీలో మూడు ఫ్యాక్టరీలకు చెందిన కార్మికులు దీనిని తిరస్కరించారు.

ఈ ఏడాది వేతనాలలో 10 శాతం పెంపుదలతోనూ, కార్మిక సంఘాలు, యజమానులు, ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిర్చినట్లు ప్రధానమంత్రి జార్జిస్ పాంపిడే ప్రకటించినప్పటికీ, కార్మికుల ప్రధాన వ్యతిరేకంగా ఉన్నది.

పారిస్ పరిసరాలలో ఉన్న రెనాల్ట్ కార్ ఫ్యాక్టరీ, జెర్మియట్ వాణిజ్య వాహనాల ఫ్యాక్టరీ, నోస్‌లోని రాడియోటా పరికరాల ఫ్యాక్టరీకి చెందిన కార్మికులు సమ్మె కొనసాగించాలని నిశ్చయించారు.

ఒక వైపు కార్మికులతో సంప్రదింపులు సాగుతూ ఉండగా, అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేస్తూ, తీవ్రవాదులు ఆయుధాల డిపోలు నిర్మించారని, ఫ్రెంచి జాతీయ విద్యార్థి సంఘంవారు నేటి రాత్రి పారిస్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రదర్శనలో ఈ ఆయుధాలు ఉపయోగించాలని తీవ్రవాదులు తలపెట్టారని ఆరోపించింది.

శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించడం అసాధ్యంగా చేసే దృష్టితో, ఈ ప్రదర్శనల సమయంలోగాని, ఆ తరువాతగాని ఆయుధాలు వినియోగించాలని తీవ్రవాదులు తలపెట్టారని ఆ ప్రకటన తెలిపింది.

ప్రభుత్వంలోనూ పరిపాలనా నిర్వహణలోనూ పార్టీలు పన్నినవి. కొన్నిచోటులు పుకారుకు అర్థిక మంత్రి పైర్ మెస్మర్ తీవ్రమైన వ్యతిరేకతను వ్యక్తంచేశారని, అయినా నేడు తన రాజీనామాను సమర్పించకపోవచ్చని ఆర్థిక మంత్రిత్వశాఖకు సన్నిహితవర్గాలవారు చెప్పారు. తాను పరిష్కారిత యత్నిస్తున్న ఆర్థిక విధానానికి ఈ ఒప్పందం విరుద్ధమని శ్రీ మెస్మర్ అభిప్రాయపడుతున్నారు.

అయితే ఆర్థికమంత్రి రాజీనామా చేసే రన్న వదంతులు అసత్యమని ఆర్థికమంత్రిత్వశాఖ ఖండించింది. కాగా ప్రస్తుత పరిస్థితు లలో ప్రభుత్వం పటిష్టంగా ఉండడం అవసరమని మెస్మర్ భావపడినట్లు, మంత్రిత్వశాఖ వర్గాలవారు తెలిపారు.

మలేసియాలో భారతప్రధాని కార్యక్రమం

కౌలాలంపూర్, మే 27: భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మలేషియాలోని పాలు సందేశాలలో పర్యటించడానికై బుధవారంనాడు భారతదేశం నుంచి బయలుదేరి వెళ్లారని అధికార శాఖ నేడు ప్రకటించింది.

శ్రీమతిగాంధి ప్రయాణంపై విమానం స్థానిక కాలమాన ప్రకారం సాయంత్రం 7—20 గంటలకు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగుతుంది.

శ్రీమతిగాంధికి అధికార లాంఛనాలతో కూడిన స్వాగతం ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి టుంకు అబ్దుల్ రహమాన్, ఫెడరేషన్ రాజధాని పరిపాలనాధికారి ఆమెకు స్వాగతం చెబుతారు.

గురువారం ఉదయం శ్రీమతిగాంధి, ప్రభుత్వ నిధులతో రాజదంపతులను సందర్శిస్తారు. అబ్దుల్‌రదీరుల సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి, ఆ తరువాత బాలీలు పర్యటనను తిలకించడానికి వెడతారు.

విమానపరం ప్రధానాధికారి ఎయిర్ కమోడోర్ సులేమాన్ శ్రీమతి గాంధి వెంట ఉంటారు.

జూన్ 1వ తేదీన శ్రీమతిగాంధి లండను చేరేముందు సైనికవందనం స్వీకరిస్తారు.

—:o:—

శ్రీ కొండా మాధవరెడ్డి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియామకం

న్యూఢిల్లీ, మే 27: శ్రీ కొండా మాధవ రెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియుక్తులయ్యారని నేటిరాత్రి ఇక్కడ ప్రకటన వెలువడింది.

పశ్చిమ జర్మనీ అత్యవసర శాసనం

కళాకారుల వ్యతిరేకత: థియేటర్ పై ప్రదర్శకుల దాడి

బన్సు బెర్లిన్, మే 27: పశ్చిమ జర్మనీ ఇక్కడ ఒక థియేటర్‌లో నాటక ప్రదర్శనం జరుగుతుండగా, సుమారు 150 మంది ప్రదర్శకులు ప్రదర్శనను మధ్యలో ఆపు చేయించి పశ్చిమ జర్మనీలో తీసుకు రాదలచిన అత్యవసర శాసనంపై చర్చను ప్రారంభించ చేశారు.

యుద్ధ కాలంలో ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలను ఇచ్చేందుకు పై శాసనం ఉద్దేశించ బడింది.

ప్రదర్శన విశ్రాంతి సమయం అనంతరం స్టేజ్‌పైకి యీ ప్రదర్శకులు కమ్ముకొని వారు మిగిలిన నాటకం ప్రదర్శించబడకుండా ఆటంకం పరిచారు.

"సమ్మెలపై నిషేధం అంటే లేబర్ యూనియన్ వినాశమే" అంటూ వీరు వినాదాల అట్టలను పట్టుకొని థియేటర్‌కు చేరుకున్నారు.

నాటకంలో ప్రధాన పాత్రధారి, పీటర్ ఎమ్‌బర్గ్, అత్యవసర శాసనంకి వ్యతిరేకంగా ఒక తీర్మానాన్ని చదివి వినిపించారు. ఈ తీర్మానాన్ని మ్యూనిచ్ చాంబర్ థియేటర్, ఫ్రాంక్‌ఫర్ట్ సిటీ థియేటర్‌లు నటులతదారులు చేశారు.

అత్యవసర నిబంధనలు ఉపసంహరించ బడేట్లుగా సమ్మెలు చేయవలసిందని అందరు నటులకు యీ తీర్మానంద్వారా విజ్ఞప్తి చేశారు.

మాగాణి భూముల్లో ఇళ్లుకట్టిన హరిజనులరిపేన్యూపన్ను రద్దు

ప్రభుత్వ ఆలోచన: ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

తేలప్రోలు, (హరిజనవాడ), మే 27: మాగాణి భూములలో తమ వ్యక్తిత్వంగాని లేక ప్రభుత్వ సహాయంవల్లగాని గృహనిర్మాణం చేసుకున్న హరిజనులకు రెవిన్యూ పన్ను రద్దు చేయాలని ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు ఈరోజు సాయంత్రం ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఇటీవలనే గిరిజనులకు 36 వేల ఎకరాల బంజరు భూములను స్వాధీనం చేసినట్లుకూడా ఆయన వివరించారు. సమయం లేకపోయింది కాని లేకపోతే కేంద్రప్రభుత్వఅపోహశాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాంను ఆహ్వానించి రాష్ట్రంలోని హరిజనులందరిని సమీకరించి బ్రహ్మాండమైన మహాసభ జరపాలని సంకల్పించామని కూడా ఆయన ప్రకటించారు. హరిజనుల ఉద్ధరణకు ఏమేమి అవసరమో వారిలో కొందరు ఎందుకు పెడమార్గం పడుతున్నారో పరిశీలించి వారిని దేశ ప్రగతిలో ప్రముఖ భాగస్వాములయ్యేట్లు చేసేందుకు ప్రయత్నించాలని సంకల్పించామన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం బాగా సుస్థిరంగా ఉన్నదంటే అందుకు కారణం హరిజనులు, హరిజన క్రైస్తవులు, గిరిజనులు, మిగిలిన వెనుకబడ్డవర్గాల వారందరు కాంగ్రెసుప్రభుత్వానికి అండదండలుగా ఉండటంవల్లనే అని తమ విశ్వాసాన్ని ప్రకటించారు. గత ఎన్నికలలో ఉయ్యూరులో శ్రీ కాసాని వోడిపోయింది ఈ వెనుకబడ్డ వర్గాల చేతుల్లో కాదని కేవలం ధనికులు డబ్బుకలవారే ఆయన్ను వోడించారని, తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. చివరకు ఆయన వదినదినేత కర్నూలు పట్టినట్లు అభివర్ణించారు.

రెండు రోజులపాటు గృహప్రవేశ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సాయంత్రం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాసాని సంకటరత్నం, మినహా కాంగ్రెసు ప్రముఖులతో తిప్పగుంట, చిలివాడ, తేలప్రోలు హరిజనవాడ, గారపాడు, ఉంగుటూరు గ్రామాలు పర్యటించారు. ఈ గ్రామాలన్నింటిలో ప్రజలు ముఖ్యంగా హరిజన, హరిజన క్రైస్తవులు, గిరిజనులు ముఖ్యమంత్రి కి, కాంగ్రెసుఅభ్యర్థికి అఖండ స్వాగతం ఇచ్చారు. డప్పులతో, భజనబృందాలతో స్వాగతాలు చేశారు. తోరణాలు, హారతి ప్రదర్శనం చేశారు. ఎడ్లబండ్ల నిండా పూలదండలు చేశారు. నాటకాలు కొన్నిచోట్ల రెండెడ్లబండ్లపైన, కొన్ని చోట్ల టాంటాలు లేని జీపులపైన నిల్చొని పూలదండలు వేశారు.

ప్రజల పుష్పాన్ని గూడి ముఖ్యమంత్రి పూర్వద్వారాల మధ్య శ్రీ కాసాని గెలుపు తథ్యం అని ఆశీర్వదించారు. అత్యధిక మెజారిటీ గెలుపు సాధిస్తే ఒక ఆంధ్రదేశం లోనేకాక యావద్భారత దేశంలోకూడా ఆంధ్రుల్ కాంగ్రెసువట్ల ప్రజల అకుంఠిత విశ్వాసాన్ని అదరాన్ని ప్రకటించేస్తుంది అన్నారు. కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి ఆయన్ను ఋణస్థుని చేసుకుని ఆయన ద్వారా తమ కోర్కెలు సాధించుకోవలసినదిగా సలహా ఇచ్చారు.

తిప్పనగుంట

తిప్పనగుంటలో జరిగిన సభలో మాజీ శాసనసభ్యులు శ్రీ నూకల వీరరాఘవయ్య (శ్రీమత్) అధ్యక్షతవహించారు. పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ ఎం. నారాయణరావు ప్రముఖులను సమర్పించి స్వాగతం చెప్పారు. పంచాయితీ బోర్డు సభ్యులు శ్రీ అదనుమిల్లి చౌదరి స్వాగతప్రసంగం సమర్పించారు. తిప్పనగుంట హరిజన క్రైస్తవులు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ గ్రామంలో 170 హరిజన కుటుంబాలకు ఇండ్లస్థలాలు లేవని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ తిప్పనగుంట ఖదీదరలో కమ్యూనిస్టు గ్రామం అని, కాని ఇటీవల అదంతా తుడిచివేశారని తమకు తెలుసునని ఈ ఎన్నికలో దాన్ని దృఢపర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

చిరివాడ

చిరివాడలో ముఖ్యమంత్రి బృందం కాలు పెట్టగానే గ్రామ ప్రారంభంలోనే కమ్యూనిస్టు జెండాలు ప్రత్యక్షమయాయి. కనిపించటలో వచ్చలేనట్లు, అక్కడి వోటర్లు ఇక్కడ జరిగిన సభలో స్పష్టంచేశారు. గతఎన్నికలలో ఇక్కడ కమ్యూనిస్టు అభ్యర్థికి సుమారు 100 వోట్లు ఎక్కువవచ్చాయి. కాని ఈ పర్యాయం అంతకన్నా ఎక్కువగా కాంగ్రెసు అభ్యర్థికి మెజారిటీ రాగలదని చెప్పబడుతోంది.

ఇక్కడ జరిగిన సభకు శ్రీ నిమ్మగడ్డ సీతారామస్వామి అధ్యక్షతవహించారు. శ్రీ పి. కుటుంబరావు స్వాగతం పలికారు. శ్రీ యార్లగడ్డ ఆంజనేయప్రసాద్ (ఎం.పి. కాంగ్రెసు) పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ వేమూరి కృష్ణమూర్తి స్వాగతప్రసంగం సమర్పించారు.

అప్పికట్ల, పోసెర (ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి హరిజనుల ఇండ్ల స్థలాలకు 15 లక్షల రూపాయలు కేటాయించారని 7 లక్షల ఎకరాల బంజరు భూమి భూమి లేని పేదలకు పంచారని వివరించారు.

నేలప్రోలు (హరిజనవాడ)

ఇక్కడ జరిగిన పెద్ద సభకు శ్రీ మల్లి బుల్లిసరెడ్డి అధ్యక్షతవహించారు. సమ్రపిత్త కాంగ్రెసు నాయకులు శ్రీ బిసి. పి'పదయ్య, మాజీ హరిజన శాసనసభ్యులు శ్రీ సంబూరి శ్రీనివాసరావు ప్రసంగించారు.

గారపాడు

గారపాడు గ్రామంలో పేదలు అత్యంత ఉత్సాహంతో ముఖ్యమంత్రి బృందాన్ని ఎంతో మర్యాదగా ఊరేగించి అర్చాపూజ చేశారు.

భారత్ న్యూజిలాండ్ దేశాలసాన్నిహిత్యం

ప్రధాని గాంధీ - ప్రధాని కేర్ల ఉద్ఘాటన

వెల్లింగ్టన్, మే 27—

భారతప్రధాని ఇందిరాగాంధి వెల్లింగ్టన్‌లోని రాష్ట్రపతిభవన్‌లో ఒక ప్రకటన చేస్తూ, భారత ప్రజల మైత్రి, సౌభ్రాత్ర సందేశాలను అందజేయడానికి తాము వచ్చామని పేర్కొన్నారు.

న్యూజిలాండ్ ప్రధాని కేర్ ప్రసంగిస్తూ ఇందిరాగాంధికి స్వాగతం చెబుతూ, ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్యదేశానికి చెందిన ప్రధానమంత్రికి న్యూజిలాండ్ పర్యటన చేయడం ఉభయదేశాల మధ్య మైత్రీభావాభివృద్ధికి తగిన అవకాశాలు అందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. "మన రాజకీయ, న్యాయవ్యవస్థలు సన్నిహిత సంబంధం కలవి. స్వేచ్ఛాస్వాతంత్ర్యాల పరిరక్షణ విషయంలో ఉభయులం ఆదరణ చెందుతున్నాము" అని ఆయన అన్నారు.

శ్రీమతిగాంధి తమ ప్రసంగంలో న్యూజిలాండ్‌లో సంభవించిన భూకంపాలను గురించి ప్రస్తావిస్తూ, ఈ భూకంపాలను గురించిన న్యూజిలాండ్ ప్రజలు తమ సానుభూతులను వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యపు ప్రభావాలను భారత్ కూడా తరచు గురిలవుతూ వుంటుందని, అందువల్ల న్యూజిలాండ్ ప్రజల విషయంలో తాము సానుభూతిగలవారమని అన్నారు.

శ్రీ కేర్ తమ స్వాగతోపన్యాసంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రి పదవిని చేపట్టిన నాటినుంచి ప్రదర్శించిన విశేష శక్తిసామర్థ్యాలను ప్రశంసించారు.

భారత్, న్యూజిలాండ్‌లు సుదూరంగా వున్నప్పటికీ, రెండూ ఆసియన్—పసిఫిక్ ప్రాంతంలో సభ్యదేశాలేనని, ఈ ప్రాంతంలో శాంతి అభివృద్ధిని సాధించాలన్న సమిష్ట లక్ష్యం ఉభయదేశాలను సన్నిహితం చేయగలదని అన్నారు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో యుద్ధాలను, పోరాటాలను గురించి శ్రీ కేర్ ప్రస్తావిస్తూ, భారత్‌వలనే న్యూజిలాండ్ కూడా వియత్నాం యుద్ధంపై పారిస్‌లో జరుగుతున్న చర్చలపట్ల హర్షం ప్రకటించిందన్నారు. "పారిస్ చర్చలు వియత్నాంలో యుద్ధంపై న్యాయమైన పరిష్కారానికి దారితీసి, హో దేశాలు శాంతియుత పరిష్కారంలో అభివృద్ధికి తమ శక్తియుక్తులను కేంద్రీకరించడానికి వీలుకలుగునేయగలవని భారత్‌వలెనే న్యూజిలాండ్‌కూడా ఆశిస్తున్నది" అని ఆయన అన్నారు.

అంటార్కిటిక్ టుపాను కారణంగా ఆస్ట్రేలియాలో వైమానిక కనెక్షన్లు నేడుతెగిపోయినవి. భారత ప్రధాని తిరుగుప్రయాణమైన న్యూజిలాండ్ విమానం నేటి ఉదయం సిడ్నీ రాలేదు. అప్పుడు శ్రీమతి గాంధి అల్బాండ్ వెళ్లి అక్కడినుంచి వైమానికదళం విమానంలో వెల్లింగ్టన్ వెళ్లాలనుకున్నారు కాని ఆస్ట్రేలియా ప్రభుత్వం ఏర్పాటుచేసిన విమానదళం విమానంలో లమెస్టిన్నుంచి వెల్లింగ్టన్ వచ్చారు. ఆ విమానం నిర్ణీత సమయానికి గంట ఆలస్యంగా వెల్లింగ్టన్ చేరింది.

—:o:—

వియత్నాంపై గౌరవప్రదమైన శాంతి

అమెరికా వాంఛ అని శ్రీ జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, మే 27: వియత్నాంలో గౌరవప్రదమైన శాంతిని అమెరికా హర్షిస్తున్నదనీ, ఇంతకంటే తాము మరేమీ కోరడం, మరిదేనినీ ఆశించడంలేదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు ప్రకటించారు.

అర్జెంటీనా ప్రధాని జాన్ గార్టన్‌కు వైట్‌హౌస్‌వద్ద ఆయన స్వాగతం చెబుతూ, అర్జెంటీనా కూడా ఈ ఉద్దేశంతో పీటీ పనిచేస్తుందని తాను ఆశిస్తున్నానని, వియత్నాం ఇతర సమస్యలపై తమ చర్చలకోసం తాను ఎదురు చూస్తున్నానని అన్నారు.

అమెరికా బాంబుల దాడిని బేషరతుగా విరమించాలి

పారిస్‌చర్చలలోహనోయ్‌ప్రకటన: నిష్పాక్షిక మండలం పునరుద్ధరణకు హారిమన్ సూచన

హనోయ్, మే 27:

ఉత్తర వియత్నాంపై అమెరికా తన బాంబుల దాడిని, ఇతర యుద్ధచర్యలన్నింటిని బేషరతుగా విరమించాలని తన ప్రభుత్వం భారీగా కోరుతున్నదని ఉత్తర వియత్నాం ప్రతినిధి పర్దం నాయకుడు శ్రీ శ్వాన్‌థ్వే నేడు ఇక్కడి వియత్నాంపై అమెరికన్ యుద్ధం చర్చలలో పేర్కొన్నారు.

ఇతర సమస్యలన్నింటిని సరిచేసి చర్చలు దారితీయుండు అని ఎదురుచూస్తున్నామని ఆయన చెప్పినట్లు సమాచారం వర్గాలవారు తెలిపారు.

శ్రీ శ్వే తన ఉపన్యాసం ముగింపు సమయంలో, అడుగు కోరుతున్న విధంగా, అమెరికా ఎప్పుడు బేషరతుగా బాంబింగ్ విరమణ చేయనున్నదో తెలపాలని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హారిమన్‌ను కోరారు.

అమెరికన్ "పంపకులని" ఆయన ఆరోపిస్తూ, ఉత్తరవియత్నాం మే 3వ తేదీన చేసిన ప్రకటనలు మే 4వ తేదీన అమెరికా ఇచ్చిన సమాధానాన్ని ఈ సందర్భంలో ప్రస్తావించారు. ఉత్తరవియత్నాం ప్రకటనలో ఉత్తరవియత్నాంపై బాంబింగ్ ఇతర యుద్ధ చర్యలు బేషరతుగా విరమణను గురించి నిర్ణయించి, ఆ తర్వాత ఉభయపక్షాలకు ఆమోదమైన ఇతర సమస్యలపై చర్చలు జరపడానికి ఈ చర్చలు ఏర్పాటు అయినట్లు పేర్కొన్నది.

అమెరికా సమాధానంలో ఈవిధంగా వున్నదని శ్రీ శ్వే తెలిపారు: "ఉభయపక్షాల ప్రతినిధులమధ్య మే 10 వ తేదీన పారిస్‌లో అధికార చర్చలు ప్రారంభం విషయంలో ఉత్తర వియత్నాం ప్రభుత్వం మే 3వ తేదీన చేసిన ప్రకటనలో చేసిన ప్రతిపాదనను ఆమోదించడానికి మేము సిద్ధంగా వున్నాం."

ఈ ప్రకటనవల్ల ఉత్తర వియత్నాం ప్రభుత్వం నిర్వహించిన విధంగా అధికార చర్చల ఉద్దేశాన్ని అమెరికాప్రభుత్వం ఆమోదించినట్లు స్పష్టమవుతున్నదని, కాని అధికార చర్చలు ప్రారంభమైన తర్వాత అమెరికా బృందం ఈ అత్యవసర సమస్యను గురించి ప్రస్తావించడంలేదు అని శ్రీ శ్వాన్‌థ్వే అన్నారు.

హారిమన్ సూచన

ఉత్తర, దక్షిణ వియత్నాంల మధ్య నిష్పాక్షిక మండలం వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మూడు రాజ్యాల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి చేసే విజ్ఞప్తిలో కలపవలసిందిగా ఉత్తర వియత్నాంను అమెరికా ప్రతినిధి హారిమన్ నేడు కోరారు.

నేటి చర్చలలో శ్రీ హారిమన్ పై సూచన చేశారు. నిష్పాక్షిక మండలం పునరుద్ధరణపై కుదిరే ఒప్పందంవల్ల శాంతి పథంలో నిజమైన ముందడుగు కాగలదని ఆయన ఉత్తర వియత్నాంకు తెలియజేశారు.

ఏ ఒప్పందంపైనైనా పర్యవేక్షణకు, ధైర్యధులపై సక్రమమైన దర్యాప్తుకు సమర్థవంతమైన మార్గాలు కనుగొనడం సంప్రతింపుల ప్రధాన లక్ష్యం కావాలని ఆయన అన్నారు.

ఉత్తరవియత్నాం ప్రతినిధి శ్వాన్ థ్వే ఇలా అన్నారు: "చర్చలు ప్రారంభమై ఇప్పటికి సరిగా రెండు వారాలు అయింది. నేటితో మరో అయిదు సమావేశాలు ముగిశాయి. అయితే వీటివల్ల ఎలాంటి ఫలితం లభించలేదు. దీనికి కారణం ఏమిటి? ఇక్కడ సంభాషణలలో ప్రధానాంశాన్ని గురించి చర్చలు జరపడానికి అమెరికా వ్యతిరేకిస్తుండడమే. ఈ చర్చల పరిమితిలోనే ఇతర సమస్యలను అది ప్రస్తావిస్తున్నది. అమెరికా ప్రతినిధివర్గం నిజాన్ని కప్పిపుచ్చి, మంచిని చెడుగా మార్చివేసినది. ఇది చర్చల ప్రగతిని నిరోధించినది."

నేటి చర్చలు సాయంత్రం 5 గంటల వరకునిమిషాల పేపు జరిగినవి.

నిష్పాక్షిక సమావేశం మళ్లీ శుక్రవారం ఉదయం ప్రారంభమవుతుంది.

కేంద్ర ప్రభుత్వ పాఠశాలలు

బోధనాభాషలుగా హిందీ, ఇంగ్లీషు

న్యూఢిల్లీ, మే 27: కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన జేకేవ్యాప్తంగా వున్న 118 పాఠశాలలో హిందీ, ఇంగ్లీషు బోధనా భాషలుగాగల ప్రత్యేక సెక్షన్లను రద్దుచేయాలని ప్రభుత్వం విధాన నిర్ణయం చేసిందని ఒక వార్తాసంస్థ ప్రకటించిన వార్తను కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడు ఖండించారు.

కేంద్ర విద్యాశాఖ ఈ విషయంలో ఎలాంటి తాఖీదులు పంపలేదనికూడా ఆయన తెలిపారు.

విద్యాశాఖ సహాయమంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ ఈ సమస్యపై పత్రికావిలేకరుల గోష్ఠిలో వివరిస్తూ, 1962లో మంత్రివర్గం చేసిన నిర్ణయమే కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని పాఠశాలకు అన్నిటికీ వర్తిస్తుందనీ, ఆ పాఠశాలలో చేరే విద్యార్థులు ఒకటవ తరగతినుంచి 11వ తరగతివరకూ ఇంగ్లీషు, హిందీ రెండూ చదువుతారని తెలిపారు.

—:o:—

బ్రహ్మపుత్రానదికి వరదలు

జోర్హాట్, మే 27: బ్రహ్మపుత్ర, గంగా కొండలలో పుట్టి, తిబ్బాసర్‌తిబ్బాగుండా ప్రవహించే దాని ఉపనదులు, భారతదేశం మూలంగా గత కొన్నిరోజులుగా పొంగుతున్నట్లు నేడు ఇక్కడ అధికారరీత్యా తెలియవచ్చింది.

నేటిరాత్రి 9 గంటలకు బ్రహ్మపుత్రానది నీటిమట్టం 277.3 అడుగులకు చేరినది. ప్రమాదకరస్థాయికి అది 1.7 అడుగుల మాత్రమే తక్కువ.

భోగ్దోయినది ప్రమాదమూలంగా జోర్హాట్ పట్టణానికి ముప్పు ఏర్పడింది.

యూనివర్శిటీలలో డెమోగ్రఫీ శాఖలు

ఏర్పాటుచేయాలని కేంద్రమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 27: నాలుగు ప్రణాళికాలలో అయిదోగ్రాడ్యుయేట్ స్థాయిలోగాని, సోషియాలాజికల్ డెమోగ్రఫీ, మెథడాలజికల్ డెమోగ్రఫీకాలను ప్రవేశపెట్టాలనేదే తమ కేంద్ర ఆరోగ్య కుటుంబనియంత్రణమంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ విజ్ఞప్తిచేశారు.

నేటి సాయంకాలం యునివర్సిటీలలో జరిగిన ఆరోగ్య అధికారులు, ఫ్యాకల్టీ అధికారుల సమావేశానికి ప్రారంభోపన్యాసం చేస్తూ, కేంద్రమంత్రి, దేశంలో ప్రస్తుతం డెమోగ్రాఫరుల (జనాభా విషయాల నిపుణులు) కొరత బాగా ఉన్నదని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమం విజయవంతం చేయటంలో డెమోగ్రాఫరులు తమ సర్వే, అధ్యయనాలద్వారా ప్రముఖపాత్ర నిర్వహించగలరని ఆయన తెలియజేశారు.

1975 నాటికి జనాభా రేటును అప్పుడు 1000కి 40 స్థాయినుంచి 1000కి 30 స్థాయికి అల్పంచటం జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పెద్దకుటుంబాలు వద్దన్నట్లు కోర్కెలు తీరటానికి ఆటంకం అని ఆయన అన్నారు.

మున్సిపలు, తదితర అల్పసంఖ్యాకులు కుటుంబ నియంత్రణకు విముఖులని జన సంఘం చేసే వాదనను మంత్రి ఖండించారు. ఆ వర్గాలలో అనేకులు కుటుంబ నియంత్రణ పాటిస్తున్నారని, వారిలో ఎక్కువ ఒకటో అరో, బుబుబార్యత్వం కనిపించదని అన్నారు.

నగరం అభివృద్ధిలోనుంచి రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, కుటుంబ నియంత్రణ ఉద్యమం ప్రమోదమం చేయాలని ఉద్ఘాటించారు.

1967—68 లో పెట్టుకున్నలక్ష్యాలు ఆ యా కేంద్రాలలో నెరవేరినవని, అయితే కేంద్రం రాష్ట్రానికి నిర్దేశించిన లక్ష్యాలు తక్కువని అభిప్రాయపడుతున్నామనీ ఆయన అన్నారు. కొన్ని జిల్లాలు లక్ష్యాలు రెట్టింపు మేరకు సాధించినవని పేర్కొన్నారు.

డాక్టర్ డి. రాజేంద్రరావు, వైద్య ఆరోగ్య డైరెక్టరు వందన సమర్పణ చేశారు.


మీనన్
ఇంజన్‌లు
రు. 3.00 లు కనీసం చేయగల ఒక గ్యాలన్ క్రూడ్ ఆయిల్‌తో 60,000 గ్యాలన్‌

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. జ్యేష్ఠ శు. విదియ
1968 సం. మే 29 బుధవారం.
బుభ : విదియ : సా. 5.32, వ్యతిపాత : ప. 1.22, వర్జ్యం : రా. 10.39 మొదలు 12.25 వరకు.

1968 సం. మే 30 గురువారం.
సుదు: తదియ : సా. 7.24, ఆర్ద్ర : ప. 1.53, వర్జ్యం : తె. 4.53 మొదలు

ఆంధ్రపత్రిక

ఒరిసేయిని యొనరించిన
పత్రికా రత్నాపియమగు తన వసంబంధమునకు జా నొరులను నని పేయకునికి
పత్రికయిలము ఎరుగు ధర్మవధముల తెల్లెన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. జ్యేష్ఠ శు. విదియ
బుధవారం

తూర్పు ముఖం

నదుల

